# డెక్టర ఇకసెలత

## వక్కలంక పద్మావతి

కామేశ్వరరావు గబగబ మేడ మెట్లెక్కుతూ టర్నింగ్‌లో కనిపించిన బోర్డు చూసి తనకు కావలసిన చోటు అదేనని కన్‌ఫర్మ్ చేసుకున్నాడు

అది డా విచ్చేశ్వరరావు ఎ జి ఎస్ సి సి (మలేషియా) గారి హాస్పిటల్

కామేశ్వరరావు తిన్నగా కన్సల్టింగ్ రూంలోకి వెళ్ళకుండా ఓసారి బాల్కనిలోకి వెళ్ళి పిల్లర్ మాటున నిలబడి రోడ్డు మిదికి అటు ఇటు కలియజూశాడు తన నెవరైనా గమనిస్తున్నారేమోనని

అలా ఎవరూ కనిపించక పోయేసరికి 'హమ్మయ్య' అనుకుని బిక్కు బిక్కుమంటూ కన్సల్టింగ్ రూంలో అడుగుపెట్టాడు

అక్కడి మూలనున్న స్టూల్ మిద కూర్చున్న పదిహేనేళ్ళ కుర్రాడు, కామేశ్వరరావుని చూడగానే ఛక్‌మని లేచి నిలబడి అతన్ని క్రింది నుంచి పైదాకా తేరిపార చూశాడు

"నువ్వెవరు?' అన్నాడు కామేశ్వరరావు

'నేను కుర్రాణ్ణి, కాంపౌండర్ని, హెల్పర్ని ఇంకా

డాక్టరు కూడానా?!" అన్నాడు

'హహ్హా, ఇంకా కాలేదు సార్! టైం వుంది లోపల పేషెంటుని చూస్తున్నారు యీలోగా మేం చెకప్ చేస్తాం" అన్నాడు హీరోలా

ఓసారి అటు ఇటూ నడిచి చూపించమన్నాడు క్రింద కూర్చుని లేవమన్నాడు ఇలా అతను చెపుతుంటే కామేశ్వరరావు చేస్తున్నాడు ఆ కుర్రాడు నోట్ బుక్ తీసి నోట్ చేసుకుంటున్నాడు

కామేశ్వరరావుకి సిగ్గుగా వుంది వాడి జోకులు వింటుంటే అయినా బిక్కచచ్చి ఊరుకున్నాడు

వాడు అడిగిన విధంగా అడ్రసు ఇచ్చాడు

డాక్టరు నుంచి పిలుపొచ్చింది ముందు కుర్రాడెళ్ళి తిరిగి వచ్చి కామేశ్వరరావుని లోపలికి తీసుకెళ్ళాడు

"మి కేసు వివరాలు చెప్పండి డాక్టరు కూడా ఎగాదిగా చూస్తూ అడిగాడు

'ఇందాక మి కుర్ర కాంపౌండర్‌కి చెప్పాన్సార్" అన్నాడు

అయితే మళ్ళా చెప్పరన్న మాట ఈజిట్! కోపంగా చూశాడు

లేద్సార్ చెప్తాను అంటూ తన శారీరక బాధలు చెప్పాడు ఓ పావు గంట

అంతా విని నోట్‌చేసుకుంటూ అన్నాడాయన

ఈ వయసులో శుభ్రంగా పెళ్ళి చేసుకోకుండా ఈ కక్కుర్తి వేషాలేమిటండి!' చూడ్డానికి బుద్ధిమంతుల్లా వున్నారు పైగా" అని అంటుంటె కిక్కురు మనలేదు కామేశ్వరరావు

ఊ! సరే అయిందేదో అయిపోయింది చేసేటప్పుడు లేని సిగ్గు డాక్టరి దగ్గరికి వచ్చినప్పుడెందుకయ్యా! పద ఆ రూంలోకి పద టిస్ట్ చేయాలి 'అన్నాడు

పది నిమిషాల తర్వాత మళ్ళా కన్సల్టింగ్ రూమ్‌లోకి వచ్చారు సర్దుకుని కూర్చున్నాడు కామేశ్వరరావు

'అవునూ! ఇంతవరకు ఎందుకు వూరుకున్నావు' అన్నాడు డాక్టరు చీటి మిద ఏదో రాస్తూ

'లేదండి! కనిపించిన వెంటనే మి దగ్గరికి వచ్చాను నంగిగా అన్నాడు

వెంటనే వస్తే అంతగా ఎందుకు ముదురుతుంది ఎనీ హౌ ఇప్పటికైనా వచ్చారు నయం నీకేం బయంలేదు నేనున్నా కానీ కాస్త ఖర్చు ఎక్కువ అవుతుంది మరి సుమారు వెయ్యి రూపాయలు కావచ్చు అన్నాడు

'ఏదో మిడిల్ క్లాసువాణ్ణి సార్ బుద్ధి తక్కువై కక్కుర్తిపడి ఇలా తయారయ్యాను ప్రతి పేపర్లో మి పేరు ప్రఖ్యాతులు చూసి మిరైతే నాకు బయం వుండదని వచ్చాన్సార్ ఎలా అయినా మిరే చూడాలి'

దీనంగా అడుగుతున్న కామేశ్వరావుని చూసి మెల్లగా నవ్వాడాయన

"చూడు బాబూ! అంత తేలికగా, ఏదో జ్వరం, జలుబుల్లా నయం అవదు పెళ్ళి కావలసిన వాడివి రేప్పొద్దున సంసారం చేయడానికి పనికి రాకపోతే నీ జీవితం ఏమై పోతుంది. నీ పెళ్ళాం మాటలా వుంచి, నలుగురికీ తెలిస్తే నవ్వులపాలవుతావు ఏదో తూ తూ మంత్రం వేసి నాలుగైదొందల్లో నయమయేటట్టు చేయగలను ఆ తర్వాత మళ్ళీ వచ్చి బాధపడితే ఇక నా వల్ల కాదు ' అంటూ చేతులు టవల్‌తో శుభ్రంగా తుడుచుకున్నాడు


మౌనంగా వున్న కామేశ్వరావుని డాక్టర్ రెట్టించి అడిగాడు ఊ చెప్పు! తక్కువ ఖర్చులో నయం అయేటట్టు కనిపించాలా లేక ఖర్చుకు వెను కాడకుండా పూర్తి ఆరోగ్యం చేకూర్చుకుంటావో నీ యిష్టం" అన్నాడు

దాంతో అతను ఆలోచనలో పడ్డాడు "తను చేస్తున్న ఉద్యోగం ఒకమాదిరిది అయినా డబ్బు కోసం వెనుకాడకూడదు

పెళ్ళయ్యాక ఆవిడ ముందు చులకనైతే తను భరించగలడా! బంధువులెవరికైనా తెలిస్తే ఎంత అప్రతిష్ట' డబ్బు పోతే పోయింది. ఆరోగ్యం బావుంటే చాలు! అనుకున్నాడు

అదే మాట డాక్టర్‌తో అంటే ఓ నవ్వు నవ్వి. వెరి గుడ్ మిస్టర్ కామేశ్వరావ్' ఇంజక్షన్ వెయించుకోండి అంటూ ఇంజక్షన్ వేసి ఏవో మందులు కూడా రాశాడు

వారం తర్వాత కన్పించండి ప్రస్తుతానికి ఓ



అయిదు వందలు ఇచ్చి, నెక్ట్స్ టైం వచ్చినప్పుడు మిగతా సైకం తీసుకురండి" అన్నాడు డాక్టరు.

అలాగే నంటూ తలూపి బైట పడబోయిన కామేశ్వర్రావుకి కుర్రాడు అడ్డం తగిలాడు మామూలంటూ! వాడి చేతిలో ఓ అయిదు పెట్టి బ్రతుకు జీవుడా అనుకుంటూ రూంకి చేరుకున్నాడు.

డాక్టరు ఇచ్చిన మందులు తు.చ తప్పకుండా వాడాడు వారం రోజులూ! పైకి కనుపించకుండా బాధించే ఇలాటి వ్యాధుల్ని చాలా జాగ్రత్తగా




కనిపెట్టి వుండాలని, ఫలానా వ్యాధి ఫలానా విధమైన బాధలుంటాయని... ఇలాగే ఏవో పిచ్చి పిచ్చి విషయాల గురించి రాసిన పుస్తకాలు చదివి తను అటువంటి వ్యాధిక గురయ్యానని అనిపించగానే డాక్టర్ని సంప్రదించాడు కామేశ్వర్రావు.

తను చేసిన పనికి తృప్తి పడ్డాడతను. ఈ విషయం మిత్రులకి, కొలీగ్స్‌కి తెలీకుండా దాచాడు.

వారానికి రెండు మూడొందలు చొప్పున డాక్టర్‌కి, అయిదు చొప్పున కాంపౌండర్ కుర్రాడికి సమర్పించుకుంటూ, 'ఇంకా పూర్తిగా తగ్గ లేదయ్యా' అని డాక్టరుతో సర్టిఫై చేయించు కుంటూ మూడు నెలలు దొర్లించాడు.

ఇక ఆర్థికంగా, మానసికంగా, శారీరకంగా కూడా నీరసం వచ్చేసింది. ఇది వరకులా ఎలాటి బాధ అనిపించటం లేదు. అయినా డాక్టరు ఇంకా

పూర్తి_గా తగ్గలేదంటున్నాడు ఎప్పటికప్పుడే!

ఆ హాస్పిటల్‌కి దొంగలా వెళ్ళటం, రావటం కనిపెట్టిన ఆఫీసు ఫ్యూను గురుమూర్తి_గాడికి కాఫీ టిఫిన్లు, అప్పుడప్పుడు సినిమాకి డబ్బులు ఇవ్వటం మామూలయి పోయింది.

అయినా ఆ వెధవ ఆఫీసులో అందరికీ చెప్పేసి వుంటాడేమో అని కామేశ్వర్రావు అనుమానం. ఆఫీసులో అందరూ తననే గుచ్చి గుచ్చి చూస్తు_న్నట్టు, టైపిస్టు సుశీల తన శీలాన్ని అనుమానిస్తు_న్నట్టు ఫీలవసాగాడు.

ఆరు నెలలు గడిచినా అంతుబట్టని వైద్యం మీద, అది చేస్తు_న్న డాక్టరు పిచ్చేశ్వర్రావు మీద విపరీతమైన కోపం వచ్చింది. మరో వారం వెళ్ళినప్పుడు డబ్బివ్వకుండానే అడిగాడు.

"ఏం డాక్టరుగారూ! ఎన్నాళ్ళిలా నన్ను పీడిస్తా_రు?" అని.

"పీడించటం ఏమిటయ్యా! నీకున్న రోగం అలాటిది. నేను కాబట్టి రెండు వేలల్లో నీకు నయం చేకూర్చుతున్నా! అదే మరొకరైతే నాలుగు వేలయ్యేది" అన్నాడు సీరియస్‌గా ముఖం పెట్టి.

"అలాగా! నా బ్రతుకు అల్లరవుతుందేమోనని భయంతో మీరు చెప్పినట్టుగా విని వేలు తగలేశాను. ఇక నా వల్ల కాదు. నాకే రోగం లేదు" అంటూ ఆయన పిలుస్తు_న్నా చూడకుండా వచ్చేశాడు కామేశ్వర్రావు.

తర్వాత కొద్ది రోజులకి కామేశ్వర్రావుకి పెళ్ళి కుదిరింది. మరో ఐదు రోజుల్లో పెళ్ళనగా తండ్రి అర్జంట్‌గా రమ్మని ఉత్త_రం వచ్చింది.

ఏమిటోనని పరుగెట్టుకెళ్ళిన కామేశ్వర్రావుని తండ్రి చెడామడా దులిపేశాడు. ఏరా! పట్నంలో ఉద్యోగం వెలగబెడుతున్నావని సంతోషిస్తు_ంటే అందిన చోటల్లా అప్పులు చేసి ఎగ్గొట్టి అఘోరిస్తు_న్నావని ఇదిగో ఈ ఉత్త_రం వల్లే తెలిసింది. చూడు." అంటూ ఉత్త_రం అందించా

# డాక్టర్ ఇన్‌సెల్

శాయన.

అది చదువుకుని, "ఒరి డాక్టరూ! నువ్విలా పీడిస్తు_న్నావన్న మాట" అంటూ బస్సెక్కి హాస్పిటల్లో ప్రత్యక్షమయ్యాడు.

"ఇదేం పని డాక్టర్! మీ దగ్గర నేను అప్పు తీసుకోడం ఏమిటి? మా నాన్న అడ్రస్ మీకెక్కడిది? అసలేమిటిదంతా!" అన్నాడు విసురుగా.

"నీ కేసు బుక్ చేసుకున్నప్పుడే నీ అడ్రస్, వివరాలు నోట్ చేసుకున్నాం కదా! అందుకే ఈ గొడవ. అదే నీ స్పెషల్ డిసీజ్ గురించి ఆడ పెళ్ళి వాళ్ళకి తెలీకుండా వుండాలంటే ఓ అయిదొందలు కట్టేసి వెళ్ళు" అన్నాడు.

"అన్యాయం, ఘోరం" అంటూ పిచ్చి కేకలు వేశాడు కామేశ్వర్రావు.

"నువ్వేమయినా అనుకో! ముందా డబ్బిచ్చి వెళ్ళు. అవసరమైతే మళ్ళీ లెటర్ రాస్తా_" డాక్టరు మాట్లాడుతున్న ఒక్కో మాట సమ్మెట పోటులా అనిపించింది.

"సార్! మీకిది న్యాయం కాదు. నాబోటి యువకుల్ని ఇలా బ్లాక్‌మెయిల్ చేయటం మీ వృత్తి_ ధర్మం కాదు. నన్ను వదిలేయండి. ప్లీజ్" అంటూ కాళ్ళా వేళ్ళా బడ్డాడు కామేశ్వర్రావు.

డాక్టరు చలించలేదు. పైగా గట్టిగా నవ్వాడు. "పిచ్చి వాడిలా వున్నావు! ఇక్కడికి రావటమే నీ బుద్ధి తక్కువ. పైగా నా వృత్తి_ ధర్మం గురించి నీతులు చెప్పకు. నీ పెళ్ళి... సంసారం సవ్యంగా జరగాలంటే డబ్బు కట్టక తప్పదు." అన్నాడు.

విసుగు, విరక్తి_ కలిగాయి కామేశ్వర్రావుకి. జేబులో వున్న డబ్బు అతని ముఖాన కొట్టి మళ్ళా వస్తా_నని చెప్పి వచ్చేశాడు బైటికి.

మరో నాలుగు రోజులకి ఆ హాస్పిటల్లో కాంపౌండరు కుర్రాడు వచ్చాడు నీరసపడిన ముఖంతో. "సార్! కాస్త_ ఒంట్లో బావుండలేదు. మంచి సెక్స్ స్పెషలిస్టు దగ్గరకి వెళ్ళాలి. ఓ పాతిక రూపాయలుంటే సర్దండి" అన్నాడు.

విస్తు_పోయాడు కామేశ్వర్రావు. ఒక స్పెషలిస్టు దగ్గర పని చేస్తూ_ మరో డాక్టర్‌కి చూపించుకోడం ఏమిటా అని.

ఆ ప్రశ్నే అడిగితే అతను నవ్వేశాడు. "పోండి సార్! మీకింకా విషయం తెలీలేదు. ఆయన నిజంగా సెక్స్ స్పెషలిస్ట్ కాదు. పొట్ట కూటి కోసం అర్థం పర్థం లేని దొంగ డిగ్రీలు తగిలించుకుని, వచ్చిన ఒకటి రెండు కేసుల్ని.. ఇలా బ్లాక్‌మెయిల్ చేయటం అతని వృత్తి_" అన్నాడు.

నిశ్చేష్టుడయ్యాడు కామేశ్వర్రావు. డబ్బిచ్చి ఆ కుర్రాణ్ణి పంపేశాడు.

మరో రెండు రోజులకి మిగతా డబ్బు ఇమ్మన్నారంటూ కాంపౌండర్ కుర్రాడొచ్చాడు.

నేనొచ్చి ఇస్తా_నంటూ అతన్ని పంపేసి ఆలోచనల్లో మునిగిపోయాడు. ఏదో చిన్న అనుమానంతో ఈ పిచ్చేశ్వర్రావులాటి డాక్టరు దగ్గరకెళ్ళితే చివరికి ఇలా జరిగిందేమిటి! అనుకుంటూ తనలో తనే దిగులుతో కృశించిపోయాడు.

ఇక ఉండబట్టలేక కొలీగ్ రామారావుకి విషయమంతా పూస గుచ్చినట్టు చెప్పాడు.

"ఇలాటి డాక్టర్లని తేలిగ్గా వదలకూడదురా! వీళ్ళు సంఘానికి చీడ పురుగుల్లాటి వాళ్ళు. నీలాటి అమాయకుల్ని ఎందర్ని ఇలా వేధిస్తు_న్నారో! మా అంకుల్ ఈ వూళ్ళోనే డిఎస్పీగా చేస్తు_న్నాడు, ఆయన ఇలాంటి వాటిని తీవ్రంగా ద్వేషిస్తా_డు. నీకేం భయం లేదు. పద..." అంటూ అతన్ని వెంటబెట్టుకుని వెళ్ళి డిఎస్పీకి పరిచయం చేసి విషయం వివరించాడు.

"పిచ్చిపిచ్చి పుస్త_కాలు చదివి మనసు పాడుచేసుకుని, ఇలాటి నకిలీ డాక్టర్ల చేతుల్లో చిక్కితే వళ్ళు, ఇల్లు కూడా గుల్లే అవుతుంది కామేశ్వర్రావ్! మీలాంటి వాళ్ళు దొరికితే మీ ఆరోగ్య రహస్యం కాపాడతామంటూ బ్లాక్ మెయిల్ చేస్తు_ంటారు.

ఆ డాక్టరుకున్న డిగ్రీలన్నీ దొంగవేనని తెలిసి కూడా ఇంత కాలం మీరు రిపోర్టు చేయకపోవటం చాలా తప్పు. మీ బలహీనత. ఆ బలహీనతనే వాళ్ళు క్యాష్ చేసుకుంటున్నారు. మీవంటి చదువుకున్న వాళ్ళు ఈ దొంగ డాక్టర్ల వలల్లో చిక్కుకోడం ఆశ్చర్యంగా వుంది. ఎనీ వా? మీ రిపోర్టు ఆధారగా ఈ రోజే ఆ నకిలీ సెక్స్ స్పెషలిస్ట్‌ని అరెస్టు చేసి బుద్ధి వచ్చేలా చేస్తాం! అవసరమైతే మీరు కోర్టుకి రావలసి వుంటుంది." అన్నాడాయన.

హమ్మయ్య అంటూ హాయిగా వూపిరి పీల్చుకుని బయట పడ్డాడు కామేశ్వర్రావు తన కొలీగ్‌తో

మర్నాడు పేపర్లో... దొంగ సెక్స్ స్పెషలిస్ట్ పిచ్చేశ్వర్రావు ఎ.జి.ఎస్.సి.సి. అరెస్ట్" అంటూ పడటం చూసి తృప్తి_గా నిట్టూర్చాడతను. □

